# Andhra Jyothi

## గ్రూప్-1 2011 మెయిన్స్‌లో మార్పులు

- **జనరల్ ఇంగ్లిషు పేపర్ సెప్టెంబరు 13కు బదులు 24న**

హైదరాబాద్, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 2011 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేస్తూ టీఎస్‌పీఎస్సీ బుధవారం ప్రకటన జారీ చేసింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13 నుంచి 23వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఈ నెల 13న జరగాల్సిన జనరల్ ఇంగ్లిషు పరీక్షను 24వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. గ్రూప్-1 2011 మెయిన్స్ పరీక్షా కేంద్రాలు హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేస్తామని టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ తెలిపారు. మెయిన్స్ పరీక్షను ఉర్దూలోనూ రాసే అవకాశం కల్పించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.